# రిటైరైన మర్నాడు

—అడిగోపుల వెంకటరత్నమ్

ఐదు గంటలకు ఠంచనుగా నిద్రలేచే సూపర్నెంటెంజనీరు కుటుంబరావు ఆరోజు ఉదయం ఎనిమిది గంటలకు లేచాడు. గత సాయంత్రమే ఆయన రిటైరైన సందర్భంలో సబార్డినేట్స్, సుపీరియరాఫీసర్లు, కంట్రాక్టర్లు రకరకాల డిన్నర్లలో ఆయన్ను ముంచారు. పైకి తేలే సరికి రాత్రి వొంటి గంటైంది. అదే అంత ఆలస్యంగా లేవడానికి కారణం.

కొండమీద విశాలమైన ప్రాంతంలో అందంగా కట్టించుకొన్న సొంత యింట్లో కుటుంబరావు కుటుంబం ప్రవేశం జరిగి నెల రోజులైంది. ఇంటి వరండాలో నిలబడి చూస్తే ప్రక్కనే కడుతున్న ప్రాజెక్టు మొత్తం కనుపిస్తుంది. అందుకే దీనికి ప్రాజెక్టు వ్యూ హౌసు పేరు. పదేళ్ళనాడు నలభై కోట్లతో మొదలు పెట్టిన ప్రక్క ప్రాజెక్టు యిప్పటికి నూట నలభై కోట్లయినా పూర్తిగాలేదు కాని పది నెలల నాడు యాభై వేలతో మొదలు పెట్టిన యీ "ప్రాజెక్టు వ్యూ హౌసు" ఎనిమిది నెలల్లోనే ముప్ఫయి వేలకే పూర్తయిపోయింది.

కుటుంబరావు అధికారం దుర్వినియోగం చేశాడని, ఆశ్రిత పక్షపాతని, డబ్బుచాల తిన్నాడని తను తినడమే కాకుండా గవర్న్మెంటు డబ్బు విచ్చలవిడిగా కంట్రాక్టర్లమీద చల్లాడని ప్రాజెక్టులు కట్టి నిలవ చేసిన నీళ్ళలో డబ్బు లెక్కపెట్టి పోశాడని, అదనీ .... యిదనీ .... యింతెందుకు సవాలక్ష ఆరోపణలాయన మీదున్నాయి కాని ఏలాంటి రిమార్కు లేకుండానే రిటైరయ్యాడు ఎప్పుడు పోతాడాని ఎదురు చూస్తూ వూపిరి బిగబట్టి వున్న వుద్యోగస్తులు గత సాయంత్రం హాయిగా గాలివదిలారు.

కుటుంబరావు నిద్రలేచి వాకిట్లోకొచ్చాడు. యధాప్రకారం ఎదురై నమస్కరించే యిద్దరాఫీసు బంట్రోతులు కనబడలేదు. స్కౌండ్రల్స్ మరీ బొత్తిగా సిన్సియారిటీ పోయింది వీళ్ళ పని పట్టాలను కొంటూ బాత్రూం దగ్గరకెళ్ళాడు ఇదివరకట్లా నీళ్ళందించే బంట్రోతు లేడు. వీళ్ళందరికి యింక్రిమెంట్లు కట్టేస్తేగాని డిసిప్లిన్ రాదనుకున్నాడు. ఆ తర్వాత గుర్తొచ్చింది. యిక మీదట ఆఫీసుబంట్రోతులు యింటికి వచ్చి పని చెయ్యరనీ తను రిటైరయ్యాననీ —

బాత్రూంలో కెళ్ళాడు. నీళ్ళు లేవు. యింట్లో యింకెక్కడన్నా వున్నా యేమో ఆయనకు తెలియదు. నీళ్ళకోసం యిల్లంతా వెతకడం ఆయన గౌరవానికిలోటు. గమ్ముగా వచ్చి మళ్ళీ మంచంపై పండుకొన్నాడు.

రకరకాల ఆలోచనలతో కళ్ళు మూసుకొన్నాడు నిద్రరాలేదు

ఆయన భార్య శాంతాదేవి తన మామూలు టైం ప్రకారం ఎనిమిదిన్నరకు నిద్రలేచింది. లేస్తూనే అరిచింది "రావుడూ, కాఫీపట్రా" మని. ఎవరూ పలకలేదు ఇదివరలోలా కాఫీ కప్పు వచ్చి ముందు వాల్లేదు. ఎక్కడ చచ్చాడో యీ వెధవనుకొంటూ మంచం దిగి చూసింది ఎవరి అలికిడీలేక కోపం వచ్చింది.

"ఏవండీ, మీరింకా నిద్రపోతున్నారా? యింత పొద్దెక్కినా వొక్కడూ వచ్చి చావలేదే! వీళ్ళకు మీరిలా అలుసిస్తే లాభం లేదు. అప్పుడప్పుడూ వడ్డిస్తుండాలి" అంది భర్తతో. కుటుంబరావు మాట్లాడలేదు.

యింతలో ఫోను మోగింది. శాంతాదేవి రిసీవ్ చేసుకొంది.... "హల్లో.... మాలతీ... ఏవిటి నాది ఆలస్యమైందనా .... వచ్చేస్తున్నాను.... అవును.... అవును యిప్పుడే నిద్రలేచా... యిప్పుడే వచ్చేస్తాగా.... నేనొచ్చాక అన్నీ యేర్పాట్లు చూస్తాగా.... నువ్వేం కంగారు పడకు. గుర్తు ఎందుకు లేదు... మెలకువరాలేదు" అని పెట్టేసి గబగబ బాత్రూంలో కెళ్ళింది

వంటింట్లో దొరికిన కొద్ది నీళ్ళలో ముఖం కడుక్కొంది కడుక్కున్నంతసేపు గొణుతూ సణుగుతూ వుంది. స్నానం చెయ్యలేదని బాధ చెయ్యడానికి నీళ్ళు లేవే అని బాధ. బంట్రోతులు రాలేదేఅని బాధ వీటి కోసం సంతర్కిస్తూ కూర్చుంటే అక్కడ ప్రోగ్రాం మించిపోతుందని బాధ.

"ఏవండీ డ్రైవరు కూడ రాలేదేమిటి? జీపు వాకిట్లో లేదు" అంది శాంతాదేవి తయారై.

"వాళ్ళిక మీదట రారు."

"ఎందుకని?"

కుటుంబరావు మాట్లాడలేదు

"ఆఫీసుకి ఫోను చెయ్యండి"

"రిటైరయాను."


"పోనీ ఎవరైనా తెలిసినవాళ్ళకు ఫోనేసి కారుతెప్పించండి నా స్నేహితురాలు మాలతి కుమార్తెకు యీ రోజు ముహూర్తం పెట్టుకొంటున్నారు నేను వెంటనేవెళ్ళాలి నేను లేకపోతే అక్కడేమీ పనులు జరగవని మాలతి యిప్పుడే ఫోను చేసింది కూడ. పుదయాన్నే వస్తానని చెప్పాను. పాడునిద్ర యిప్పుడు మెలకువ వచ్చింది."

కుటుంబరావు లాభం లేదన్నాడు

శాంతాదేవికి భర్తమీద చెప్పరానంత విసుగు కోపం వచ్చాయి. కాని పోట్లాడ్డానికి టైం లేదు. అర్జంటుగా మాలతి యింట్లో వాలాలి. యిక చేసేదిలేక మాలతికి ఫోను చేసింది.

"మా జీపు డ్రైవరు సెలవు పెట్టాడు.

## డిజైన్



ఎల్. సురేష్‌బాబు, గుంటూరు.

ఎలా రావాలా అని ఆలోచిస్తున్నా.... ఆం... ఆం... తయారై కూర్చున్నా.... ఏంటి మీ కారు పంపుతున్నావా ?.... గుడ్ ఐడియా యింకో పది నిముషాల్లో మా యింటికి వస్తుందంటావా సరే."

"కారొచ్చింది. నే వెళ్తున్నాను ఎప్పు డొస్తానో తెలియదు" భర్తతో అనేసి వెళ్ళి పోయింది.

తొమ్మిది గంటలకు కుటుంబరావు కుమార్తె గీత నిద్ర లేచింది టైం చూసుకొని అయ్యో టైమైందని కంగారు పడింది పదినిముషాల్లో తయారై వాళ్ళ నాన్నని లేపింది.

"ఏం కావాలి ?"

"పెర్రివేటు క్లాసుంది కాలేజి కెళ్ళాలి వాకిట్లో జీపులేదు. డ్రైవరు లేడు. టైమై పోతూంది."

రిటైరయ్యాను యికమీదట జీపుండదు."

"రిటైరైతే జీపుండదానాన్నా...."

కుటుంబరావు మౌనం వహించాడు

"నేనిప్పుడు కాలేజి కెలా వెళ్ళాలి ?"

"రిక్షాలో వెళ్ళు !"

"రిక్షాలోనా ! నా స్నేహితులందరు చూస్తారు. నాకు చాల అవమానంగా వుంటుంది ... డిగ్నిటీకిలోపం కూడ !"

"ఏమి వుండదు"

"నేనెళ్ళను మా స్నేహితురాలింటికి వెళుతున్నాను. రాత్రికి వస్తాను" అంటూ వెళ్ళిపోయింది.

"నువ్వే నయం తల్లీ ! కనీసం రాత్రికి వస్తానన్నావు చెప్పావు మీ అమ్మ ఎప్పు డొస్తానో తెలియదని చెప్పి వెళ్ళింది" అనుకొన్నాడు కుటుంబరావు.

తొమ్మిదిన్నరైంది. కుటుంబరావింకా కళ్ళు తెరవలేదు. జీవితాంతం ఆలోచించాల్సిన విషయాలు యీ తక్కువ వ్యవధిలో ఆలోచిస్తున్నాడు.

# వైద్య సలహాలు

—డా॥ జొన్నలగడ్డ వీరాస్వామి.

ప్ర వై జనార్దనరావు, చిత్తూరు.

నా వయసు 17 సం॥ రెండు సార్లు జలుబుచేత, గొంతు దాదాపు 5 లేక 6 దినములు మూసుకొని పోయినది. తరువాత ఎక్కువగా దగ్గువస్తూంది....

జ : మీరు బలిష్టంగా, ఆరోగ్యంగా ఉన్నారు కాబట్టి, మీ జలుబు, దగ్గు, 'అలెర్జీ' వల్ల కావచ్చు.

ముక్కు, చెవి వైద్య నిపుణుడు తిరుపతి ఆస్పత్రిలో లభిస్తారు. వారితో సంప్ర దించండి. ఏ ఏ మందులు వాడాలో చెప్పు తారు. పాలూ, పండ్లూ, తీపిపదార్థాలకు జలుబు రావటానికి సంబంధం లేదు.

ప్ర : భీగం, ఒంగోలు :

మా సోదరునకు అమ్మవారు పోసి కండ్లు పోయినాయి అన్ని ఊళ్ళు తిరిగాం. హైద్రా బాద్ లో సరోజని ఆస్పత్రిలో కళ్ళు వేస్తూ న్నారని తెలుస్తూంది....

జ : కళ్లు వేయరు అక్కడ కళ్ళు పూర్తిగా దెబ్బతింటే. ఏమి చేయలేరు. దెబ్బ తిన్నప్పుడు, కన్ను పూర్తిగా పోతే, ఆ కన్ను తీసి, గాజు కన్ను పెట్టవచ్చు. కాని గాజు కన్ను వలన చూపు రాదు. రెండవ కన్ను బాగా ఉన్నప్పుడే ఈ పని చేస్తారు.

మి తమ్మునకు, మేలు కలుగవచ్చు. కంటి పాప వద్ద అమ్మవారు వలన కాయ కాచి, వెలుతురిని లోపలికి పోకుండా చేస్తుంది. 'కార్నియో ప్లాస్టి' అనే ఆపరేషన్ చేస్తే, తప్పక చూపు వస్తూంది. వెళ్ళి ప్రయత్నిం చండి.

నల్లపాంటు తెల్లచొక్కా టక్ చేసిన వాడు నల్లద్దాలు పెట్టినవాడు. లావుగా . ఎత్తుగా .. ఎర్రగావున్నవాడు బంగారయ్య గవర్నమెంటార్ట్స్ కాలేజీలో బి ఏ ఫైనలియర్ చదువుతున్నాడు కాలేజి ఎగ్గొట్టి జులాయిలా తిరుగువాడు చదువురాని వాడు నిన్న సాయంత్రం యిల్లు వదిలి పెట్టి వెళ్ళినవాడు కుటుంబరావు కుమారుడు వేగంగా స్టయిల్‌గా యింట్లోకి దూరాడు చప్పుడుని బట్టి వచ్చిన వాడు కుమారుడని తెలుసు కాబట్టి తండ్రి కళ్ళుతెరవలేదు।

"డాడీ! మీరింకా నిద్ర పోతున్నారా? మీరు నిద్ర లేచి పక్షుల్ని లేవగొడ్తారే వండర్ ఇప్పుడున్న వరల్డు వండర్స్‌లో దీన్నికూడ చేర్చాలి"

డాడీ పలకలేదు

"నేను మా స్నేహితులం కోవెలపాడు పిక్నిక్ ప్రోగ్రాంవేసుకొన్నాం అంతా రడీ చేసి వచ్చాను జీపు యివ్వండి రేపు వచ్చేస్తాము"

"నిన్నటితో రిటైరయ్యానుగా!"

"అయ్యో! రేపు రిటైరవకూడదా? ఈ రోజు మేము ప్రోగ్రాం వేసుకొన్నామే వాళ్ళందరినీ రడీచేసి వచ్చాను ఇప్పుడు జీపు తీసుకెళ్ళకపోతే నా ప్రిస్టేజి ఏంకాను మీ ప్రిసేజికికూడ భంగంకదా ఏంచెయ్యాలి . ఐడియా వంద రూపాయలివ్వండి అద్దెజీపు తీసుకెళ్ళి యీ యిబ్బందిని అధిగమిస్తాను"

కుటుంబరావు వందరూపాయలిచ్చాడు. కుమారుడు అవందుకొని డేగలా ఎగిరిపోయాడు

*

కుటుంబరావు యింటి తలుపులు బిగించాడు ఆకలవుతూవుంది వుదయం నిదుర లేవగానే ఏదైనా అల్పాహారం తీసుకొనేవాడు. పదిగంటలైంది. కాఫి కూడ లేదు. హోటలు కెళ్ళి తిందామనుకొన్నాడు కాని ఎవరైనా తెలిసిన వాళ్ళు కనిపిస్తే చూశావా రిటైరైన కుటుంబరావు గతి వొక్క రోజుకే బయట పడింది, హోటలుకు పరుగెత్తాల్సి వచ్చిం దనుకొంటారు అది భరించడం చాలా బాధ. కనీసం కాఫీ అయినా వుంటే బాగుండును యింట్లోనె తయారు చేసుకొందామనుకొంటే కావాల్సిన వస్తువు లెక్కడున్నాయో తనకు తెలియదు తెలిసినా తయారుచేసుకోవటంచేతగాదు ప్రయత్నం చేద్దామన్నా ప్రిస్టేజికి భంగం. అంతకంటే ఆత్మహత్య మేలు.

ఈ నాడు తనిలా బాధపడాల్సిన కారణం తప్పెవరిది? తనదే? తనదే! పదవిలో వున్నప్పుడు దాన్ని దుర్వినియోగం చేసి ఇంట్లోవాళ్ళను ఇలా తయారుచేశాడు ఎంత మంది తాము రిటైరైన తర్వాత హాయిగా కుటుంబంతో కాలం గడపడంలేదు తనెంత మందిని చూశాడు ఆనందంగా వుండడం. మరి తనో - తన భార్య తన మాట పట్టించుకోకుండానే స్వేచ్ఛగా వెళ్ళిపోయింది. ఎందుకలా తయారైంది? తనే! వారించాడా? లేదు ఇదివరకు తనవసరాలు తనకున్న సిబ్బంది ద్వారా తీరిపోయాయి కొన్నేళ్ళుగా ఇలా తయారైన తన భార్య వొక్క రోజులో మారదుకదా? తను మార్చాలి! నయాన చెప్పాలి వినే మనస్తత్వం ఎప్పుడో పోయింది భయాన చెప్పాలి, ఎదురు తిరుగుతుంది. గుట్టుబయటపడుతుంది అందరూ వింటారు ఎంతోగౌరవం అనుభవించిన తనిలా వీధిలో పడడం భరించలేడు అంతకంటే మరణమే మేలు।

అక్క వుత్తరం రాసి చెల్లెల్ని పోస్టు చెయ్యమన్నదట నా ఉత్తరం ఎవరు పోస్టు చేస్తారా అని చూస్తున్నా నన్నదట చెల్లెలు! అలా వుంది తన కుమార్తె పరిస్థితి. కాలే

# బక్కవాడూ - అణుబాంబు!

.. డా॥ జె. వీరాస్వామి

బద్దలయింది అణుబాంబు
ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లు, న్యూట్రాన్లు వెళ్లగక్కింది.
చెత్తకుండి పక్కన ఎంగిలిమెతుకులు మింగి
తిక్కపుట్టిన బక్కవాడు ఆ మెతుకులు వెళ్లగక్కాడు
కుండీపక్కన చోటు చేసుకుని వొత్తిగిల్లాడు.
సూర్యుడు అగ్గిలా భగ్గుమంటున్నాడు
తాళలేక పోతున్నాడు బక్కవాడు
ఎక్కడిదో సుడిగాలి
ఒక వార్తాపత్రికను లేపింది
జాలిపుట్టిందేమో, ఆ బక్కవాడిముఖం కప్పింది
ఎండకింకా గట్టిగా ముఖానికి అదుముకున్నాడు వాడు.
నవ్వింది వార్తాపత్రికలోని అణుబాంబు పైకిలేచి,
నేను సిసలైన బాంబును
నా ఖరీదు ముప్పది లక్షలు
నీ ఖరీదు ముప్పయి పైసలా ?
ఏమో నాకేంతెలుసు ! - అన్నాడు బక్కవాడు
నేను పేలితే, కోటానుకోట్ల డిగ్రీల ఉష్ణోగ్రత ,
నీవుపేలితే ఏమవుతుంది ? - అడిగింది అణుబాంబు
ఏమో నాకేంతెలుసు ? - అన్నాడు బక్కవాడు.
నీవుపేలి కోట్ల డిగ్రీల ఉష్ణం పుట్టించు
నీ ఖరీదు ముప్పది లక్షలవుతుంది - అంది అణుబాంబు.

---

జీకి జీపులో తప్ప వెళ్ళదట ప్రిస్టేజికి లోపం అట నిజంగా యీ మాటలు చాల వింతగా బాధగా లేవూ ? ఊహూ ! ముందు రోజు కుమార్తె యీ మాటలంటే అలా అని పించేదికాదు సూపర్నెంటెంజనీరు కుమార్తె పనిపించావు నువ్వు రిక్షాలో వెళ్ళడం మన ప్రిస్టేజికి లోటు అవమానం తక్షణమే జీపు తీసుకు పొమ్మని చెప్పి పంపేవాడు.

మరిప్పుడు? రేపనే రోజు ఆలోచించుకోక పోవడం వల్లనే కదా యీనాటిలా జరిగింది

తల్లి కుమార్తెను తీర్చిదిద్దలేదు. స్వేచ్ఛ యిచ్చింది. అసలు తల్లికి టైమేది పిల్లలతో మాట్లాడడానికి? ఎప్పుడూ క్లబ్బులు, బర్త్ డేలు, మీటింగులు, మహిళా మండలులు తప్ప. ఒక్కనాడైనా కుమార్తెను ఎలా చదువుతున్నావని తనడిగాడా? అమ్మాయి చేస్తున్న తప్పులు చూస్తూ వూరుకొన్నాడు. ఎందుకు?.... యిరవై ఏళ్ళ వయసున్న యీ అమ్మాయిలో యిప్పుడు మార్పు రావాలంటే కొన్నేళ్ళు ప్రయత్నంజరగాలి. లేదా ఒక్కసారి మలుపు తిరగాలంటే బలమైన గాయం తగలాలి.

తోటమాలిమీద కాంపోజిషన్ వ్రాయమన్నాడట మాస్టారు. తోటమాలికి ముళ్ళల్లో తిరగడానికి బూట్లుండవు చాలా దూరంలో వున్న వాళ్ళింటి దగ్గరనుండి తోటకు రావడానికి కారుండదు. ఎండాకాలంలో వుండడానికి ఏర్కండిషను గదుండదని వ్రాశాడట ఒక ధనవంతులబ్బాయి ఆ అబ్బాయికి తెలిసిందంతే; వాడిది తప్పు కాదు మరెవరిది? ప్రపంచలో రంగుటద్దాలతోపాటు వాటిని పగల గొట్టడానికి రాళ్ళు కూడ వున్నాయని చెప్పని తల్లి దండ్రులది.

తన కుమారుడెన్ని సార్లు తప్పాడు, ఎన్నిసార్లు అమ్మాయిలవెంట తిరుగుతూ

## ఆరోగ్య నిధి



డా॥ ఎన్. ఆంజనేయులు

## 10. మందులు వాడవద్దు

తలనొప్పిగా వుంటే ఆస్ప్రిన్ మాత్రలు వేసుకోవటం, నిద్ర పట్టక పోతే మత్తుబిళ్లలు వాడటం, చలిజ్వరానికి క్వినైన్ మాత్రలు పుచ్చుకోవటం ఈ రోజుల్లో మామూలయింది. డాక్టరును సంప్రదించకుండానే చాలా మంది తెలిసి తెలియని జ్ఞానంతో మందులు వాడుతుంటారు.

ముఖ్యంగా గర్భవతులు మందులు విషయంలో చాలా జాగ్రత్తగా వుండాలి ఈమధ్య మత్తుబిళ్లలు వాడిన స్త్రీలకు అంగవైకల్యంతో బిడ్డలు పుట్టారన్న వార్త పాఠకులకు తెలిసే వుంటుంది. గర్భవతులు ఏదిపుచ్చుకున్నా, ఆ మందు తల్లులకే గాకుండా పెరుగుతున్న పిండం మీద కూడా పని చేస్తుంది. గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా క్వినైన్ మాత్రలు, మత్తు పదార్థాలు, టెట్రాసైక్లిన్ ఇంజక్షన్లు, గొట్టములు వాడటం మంచిదిగాదు. అవసరమయితే డాక్టరును సంప్రదించి వారి సలహా ననుసరించి వాడటం వుత్తమం. అంతేకాక తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్త తీసుకోవాలి గర్భవతులు.

వుంటే తను చూశాడు వారించాడా? జవాబు కోసం యిప్పుడాలోచిస్తున్నాడు

మొట్ట మొదట సిగరెటు తాగే కుర్రాడికి తండ్రి తటాలున ఎదురైతే జంకి దాన్ని పారేస్తాడు ఆహా నాకుమారుడు నన్నుచూసి ఎలాభయపడి పారేశాడు నేనంటే ఎంత గౌరవమనుకొంటే నేను సిగరెట్టు తాగడం చూసినా మా నాన్న ఏమీ అనలేదని వాడిక భయపడకుండా కాల్చుతాడు మొదట్లోనే వాడ్ని భయ పెట్టాలి భయ పెట్టినా తాగుతాడా! యిక మనం చేసేదేమి లేదు

ఎటుచూసినా అన్నిటికీ తనే కారణ మని పిస్తూంది ఇప్పుడేం చెయ్య గల డు? ఇంతకు పూర్వమే జ్ఞానోదయమై, పదవిలో వుంటే?

మధ్యాహ్నం ఐంది. ఆకలి దహించుక పోతూంది భోజనం కావాలి ఎలా? ఆలోచిస్తున్నారు ఆకలితో వున్నాడు ఆలోచించాడు అలసట చెందాడు గాఢంగా నిద్ర పట్టింది సాయంత్రం ఆరు గంటలకు మెలకువ వచ్చింది.

మళ్ళీ ఆలోచనలు మొదలు తనఅశక్తతకి తనమీదే కసి ఒక్క రోజుకే యిలా ఐందే! ఇక బతికినంత కాలం ఎలా భరించాలి తన భార్య ఎప్పుడొస్తుందో తెలియదు. కుమార్తె రాత్రికి వస్తుందట కుమారుడు రేపు వస్తానన్నాడు అసలు వాళ్ళు తనకు చెప్పడం ఏంటి? తను చెప్పాలి ఫలానా టైముకు రమ్మని. ఆ అవకాశం ఎప్పుడో పోయింది.

ఏడు గంటలైంది.

గుండెల్లో కలుక్కుమంది. లేచి కూర్చు న్నాడు కొద్దిగా సర్దుకొంది మెల్లగా వంట గదిలోకెళ్ళి వెతుక్కొని మంచినీళ్ళు తాగాడు తన కిది కొత్తఅనుభూతిలా వుంది బహుశా కొన్నేళ్ళ తర్వాత యిదే మొదటిసారి కాబోలు తనే మంచినీళ్ళు ముంచుకొని తాగడం తిరిగొచ్చి మంచం మీద పండు కొన్నాడు

మళ్ళీ ఆలోచనలు ఒకదాని కొకటి మెలి పడుతున్నాయి గుండెకలుక్కుమంది లేచాడు గుండెను సర్దుకొన్నాడు యీ సారి తగ్గలేదు ఆయాసం వచ్చింది గుండెను ఎడంచేత్తో రుద్దుకొంటూ డాక్టరుకి ఫోను చేద్దామని ప్రక్కనేవున్న ఫోనును అతికష్టం మీద అందుకొన్నాడు వూపిరాడ్డంలేదు.

"హలో" అన్నాడు

"హలో" అంది అవతల కంఠం.

కుటుంబరావు చేతిలోని రిసీవరు జారి క్రింద పడిపోయింది "అబ్బా" అంటూ తను కూడ క్రింద పడిపోయాడు బాధను భరించలేక కొద్దిసేపు మెలికలు తిరిగాడు. బాధగా ప్రాణం వదిలాడు

* * *

ఎనిమిది గంటలైంది

"ఓయ్ యిలారా! ఓ మాట" పిలిచింది ప్రాజెక్టు వ్యూహౌసు ప్రక్కనున్న ప్రాజెక్టును

"చెప్పు! వినబడుతుందిలే. చాల బడలికగా వుంది. కదల్లేను" అంది ప్రాజెక్టు.

"మా యింటి యజమాని చనిపోయాడు."

"అంతేనా, కొత్త విషయం అనుకొన్నాలే! నేనిక్కడకు వచ్చాక నీ యజమానికంటె మిన్నయిన నా వాళ్ళెందరో చనిపోయారు చూస్తూ వూరుకొన్నా. చేసే దేమిలేక"

వ్యూహౌసు నవ్వింది. మరింత పెద్దగా విరగబడి నవ్వింది.

"ఏం? ఎందుకు నవ్వుతున్నావు?"

"చెప్పనా!"

"చెప్పు!"

"రహస్యం చెప్తా విను" అంటూ చుట్టూరా చూసి భయపడి యిప్పుడ కాదులే! తర్వాత చెప్తాను మా యజమానురాలు యింటికి వస్తూ వుంది" అంది. ★